ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH
Thursday , November 9, 2006 0:11 hrs IST

# ఇర్వింగ్‌లో స్మితామాధవ్ నృత్యవిభావరి



తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (టాంటెక్స్), వేగేశ్న షౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన స్మితామాధవ్ నృత్యకార్యక్రమం ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసింది. టాంటెక్స్ అధ్యక్షుడు మూర్తి ములుకుట్ల స్వాగతోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమానికి సమన్వయకర్తగా రాజేశ్వరి ఉదయగిరి వ్యవహరించారు. 'వేగేశ్న'కు ప్రమోటర్‌గా వ్యవహరిస్తున్న ప్రసాద్ తోటకూర సభికులకు ఇర్వింగ్ మేయర్ హెర్బర్ట్ గేర్స్‌ను పరిచయం చేశారు. భారతదేశంలోని వికలాంగులైన బాలల కోసం వేగేశ్న ఫౌండేషన్ నిధుల సేకరణలో భాగంగా అమెరికాలో స్మితామాధవ్ పర్యటిస్తున్నారు. స్మిత అభినయించిన భరతనాట్యం సభికులను అలరింపచేసింది. శివతాండవానికి ఆమె చేసిన నృత్యం కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చిన్నారి బాలకృష్ణుని లీలలను గుర్తు చేస్తూ 'మా వల్ల కాదమ్మా' అన్న నృత్యం అందర్ని ఆకర్షించింది.

అనంతరం హైదరాబాద్ సోదరీమణులు లలిత, హరిప్రియలు గానాలాపన చేసిన అన్నమయ్య సంకీర్తనలకు స్మిత చేసిన అభినయానికి ప్రేక్షకులు కరతాళధ్వనులతో ఆడిటోరియం మారుమ్రోగిపోయింది.



అనంతరం స్థానిక విశ్వవిద్యాలయంలో జరిగిన నృత్య ప్రదర్శనలో ప్రొఫెసర్ డా. ఆనంద్ పుప్పాల స్మితను జ్ఞాపికలతో సన్మానించారు.